నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 09 ఏప్రిల్ 2025 | పేజీలు 8





## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని
# కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం



మిషన్‌కు పూజలు చేస్తున్న మంత్రి,ఆసుపత్రి సిబ్బంది

- రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి.భరత్
- రూ.61 లక్షల 2డి ఎకోకలర్ డాప్లర్ మిషన్‌ను ప్రారంభించిన మంత్రి టిజి.భరత్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** 2029 నాటికి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని పరిశ్రమలు, వాణి జ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి కార్డియాలజీ విభాగంలో

మిగతా 2లో

## సుజల ప్రవంతి కాల్వ ప్రాజెక్టుకు
# రూ.3,240 కోట్ల బడ్జెట్ కేటాయింపు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** జూన్ 10వ తేది నాటికి హంద్రీనీవా సుజల ప్రవంతి కాల్వ వెడెల్పు పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హంద్రీనీవా ప్రాజెక్టు ఇంజనీర్లను, ఏజెన్సీలను అధికారులను ఆదేశించారు. మంగళవారం పత్తికొండ సమీపంలో 119కి.మీ., నుండి 114 కి.మీ., వరకు హంద్రీనీవా సుజల ప్రవంతి కాల్వ వెడెల్పు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హంద్రీనీవా సుజల ప్రవంతి కాల్వ ప్రాజెక్టు అత్యంత కీలకమైన ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టును స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. 2014-19లో నారాచంద్రబాబు నాయుడు 5వేల కోట్ల నిధులను హంద్రీనీవా సుజల ప్రవంతి కాల్వ ప్రాజెక్టుకు నిధులు కేటాయించారన్నారు. 2019లో ప్రభుత్వం మారడంతో వారు కనీసం 500కోట్లు ఖర్చు కూడ పెట్టలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే

మిగతా 6లో

- జూన్ 10 నాటికి హంద్రీనీవా సుజలస్రవంతి కాల్వ వెడల్పు లైనింగ్ పనులు పూర్తి కావాలి
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** చారిత్రాత్మకమైన కర్నూలు జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రధానంగా జిల్లాను హార్టికల్చర్, డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లోని సునాయన ఆడిటోరియంలో జిల్లా అభివృద్ధి

మిగతా 2లో



మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు

# జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- ఉల్లి రైతుల కోసం జిల్లాలో మరిన్ని స్టోరేజ్ పాయింట్లు
- రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల పై సిఎం ప్రత్యేక శ్రద్ధ
- వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ఏర్పాటు
- జల్‌జీవన్ మిషన్ నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించింది
- జిల్లా ఇంఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు
- జిల్లా అభివృద్ధి పై సమీక్ష సమావేశం



ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు అందిస్తున్న దృశ్యం

## ఆదోని ఎమ్మెల్యే
# వసూళ్ల "రాజాలు"






**పైకి మాత్రం ప్రార్థన్న నోట చాలా పవిత్రమైన మాటలు.. లోపల మాత్రం ప్రతి పనికీ అవినీతి పైకం. కలెక్షన్ల వసూళ్లకు ప్రత్యేక బృందం. ఆ అవినీతి ముఠాకు ఓ రాజు నియామకం. ఎమ్మెల్యే పేరుతో నీతి మాలిన పనులు ముమ్మరం. ఆదోని అంతా అవినీతిమయం. ఎమ్మెల్యే ప్రార్ధసారధి నీతి మాటల వెనుక దాగిన అవినీతి,అక్రమాల పుట్ట పగిలింది. రుజువులతో పాటు బయటకు రావడంతో గందర గోళం నెలకొంది. వాహనదారుల నుంచి తిరుగుబాటు ఎదురు కావడం, ఎమ్మెల్యే అనుచరుల వసూళ్ల రాజాల అక్రమ దందా ఆడియో, వీడియో రూపంలో బహిర్గతం కావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.**

- నీతి మాటల వెనుక అవినీతి రూపం
- ప్రతి పనికీ పైకం.. కలెక్షన్లకు ప్రత్యేక బృందం
- ఆడియో వీడియో రూపంలో బహిర్గతం

**ఆదోని మేజర్ న్యూస్ :** నవ్విపోదురు గాక మాకేంటి అన్నట్లుంది ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి పరిస్థితి. ఎవరేమనుకున్నా సరే మామూళ్లు మాత్రం రావాల్సిందే. రేషన్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఇసుక, ఎర్ర మట్టి, మద్యం దుకాణాల జోరు కొనసాగాల్సిందే. వాటి నుంచి నెల నెలా మామూళ్లు వసూళ్లు చేయాల్సిందే. అంతెందుకు ఆదోనిలో ఏ వాహనమైనా కప్పం కట్టాల్సిందే. లేదంటే ఇబ్బంది పడాల్సిందే. ఇందుకు ఎమ్మెల్యే ఓ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. ఆ వసూళ్ల బృందానికి ఓరాజునునియమించారు. ఆ వసూళ్ల రాజు కాస్తా ఆడియో, వీడియో చేతికి చిక్కారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధిని ఎంచక్కా యిరికించేశారు. గతంలోనూ ఎమ్మెల్యే పేరు చెప్పి నానా యాగం చేసి ప్రార్థన్న పరువు తీసిన సంఘటనలు కోకోల్లోలు ఉన్నాయి.

మిగతా 2లో

## మెనూ ప్రకారం విద్యార్థులకు
# నాణ్యమైన భోజనం అందించాలి

- పిల్లలకు అందించే ఆహారంలో అధికారులు కక్కుత్తిపడితే చర్యలు తప్పవు
- ఏపి ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ విజయ ప్రతాప్‌రెడ్డి

**పత్తికొండ,మేజర్‌న్యూస్ :** సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఏపి ఫూడ్ కమీషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండలో ఆయన పర్యటించి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రాజీవ్ కాలనీలో ఉన్న పాఠశాల, అంగన్‌వాడి సెంటర్‌ను తనిఖీ చేశారు.

మిగతా 7లో



వంట రూమ్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న ఫూడ్ కమీషన్ ఛైర్మన్

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



మిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్

రూ.61లక్షలు ఖరీదు చేసే గుండెకు చెందిన సమస్యలను పసిగట్టే కొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్‌ను మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా పాల్గొన్నారు. కార్డియాక్ క్యాత్ ల్యాబ్‌ను సందర్శించి అక్కడున్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియానుద్దేశించి మాట్లాడుతూ ఈ 2డి ఎకో డాప్లర్ మిషన్ వలన ఒక నెల వయసు ఉన్న శిశువుకు గుండె సంబంధిత సమస్యలను కనుగొనే అవకాశం ఉంటుందని దీనివలన చాలా ఉపయోగాలున్నాయని తెలిపారు. ఇక్కడ ప్రజలకు అవసరమైన చాలా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ సరికొత్త వైద్య పరికరాలను ఈ ఆసుపత్రికి సమకూర్చుకుంటూ 2029నాటికి కర్నూలు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయి కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు ముఖ్య ఆసుపత్రిగా ఉన్న కర్నూలు ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి సిఎం చంద్రబాబునాయుడు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌లు ప్రత్యేకంగా ఒక విజన్ పెట్టుకుని కృషి చేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఈ నెల 19వ తేదీన ఆరోగ్య శాఖ మంత్రి కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శిస్తారని తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఉన్న మిషన్ 15సం॥ల వయసు గల వారికి ఉపయోగపడేదని ఈ మిషన్ నెలలోపు పిల్లలను కూడా పరీక్షించడానికి ఉపయోగపడుతుందని మంత్రి సహకారంతో ఆసుపత్రిని ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఈ మిషన్ వల్ల చాలా ఉపయోగాలున్నాయని గుండెలో వాల్వులు మార్చేదానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. కార్డియాలజి విభాగపు హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మిషన్ మెడికల్ కాలేజ్ డెవలప్‌మెంట్ ఫండ్స్ ద్వారా రూ.61లక్షలు వెచ్చించి కొనడం జరిగిందని దీనివలన చిన్న పిల్లల గుండె సంబంధిత అన్ని పరీక్షలు మనము ఇక్కడే చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, డా సీతారామయ్య, సిఎస్ఆర్ఎమ్ఓ, డాక్టర్ వెంకటేశ్వరరావు, సుబ్రమణ్యం, డా లక్ష్మిబాయి, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I BONTHALA SAIFULLAH S/O BONTHALA ABDUL KHADAR H.No: 18-47-B, Bonthala Street, Nandyal -518501, Nandyal Dist, A.P. hereby state that I have changed my name BONTHALA SAIFULLAH (OLD NAME) TO SHAIK BONTHALA SAIFULLAH (NEW NAME) and known as SHAIK BONTHALA SAIFULLAH for all purposes. for all future purposes.

## ఆశావర్కర్లును రెగ్యూలర్ చేసేవరకు పోరాటం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఆశావర్కర్లును రెగ్యూలర్ చేసి వారికి రూ.26వేల జీతం ఇవ్వాలని వారి సమస్యల ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు వైద్యసేవలు అందించే కార్యక్రమంలో ఆశా వర్కర్లు ముందుంటారని తెలిపారు. వారి సమస్యలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చట్ట బద్ధమైన సౌకర్యాలను వారికి కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఆదోని ఎమ్మెల్యే వసూళ్ల "రాజాలు "

(మొదటి పేజీ తరువాయి)



కప్పం కట్టాలంటూ స్టేషన్ వద్ద నిలిపిన టిప్పర్

మళ్లీ ఆ వసూల్ రాజా అవినీతి దందా మాటలుబహిర్గతమయ్యాయి. ఈ ఆడియో, వీడియోలను విన్నా,, చూసిన వారంతా నివ్వరపోతున్నారు. ఆదోని ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని పైకి మంచి మంచి మాటలు చెప్పే ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి లోపల మాత్రం అన్నీ అక్రమాల పనులకు ప్రత్యేక ముఠాను ఏర్పాటు చేయడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఆదోని నుంచి ఇసుక, బ్రిక్స్ పౌడర్ తరలించే ఏ వాహనమైనా ఎమ్మెల్యే అనుచరుల కనుసైగల్లో నడవాల్సిందే. లేదంటే పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిందే. ఆ వసూళ్ల దందానే ఆదోని వాహనదారుల పాలిట గుది బండగా మారింది. ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరులుగా చలామణి అవుతున్న నాగరాజు గౌడ్, సాయి లు ఇద్దరు తమ వాహనాలు రోడ్డుపై తిరగకుండా చేస్తున్నారని వాహనదారులు బహిరంగంగానే చెప్తున్నారు. ఆధార్ కార్డును మార్పు చేసి కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలాన్ని కబ్జా చేసి రిజిస్టర్ చేయించుకున్న సొంత మిత్రుడ్ని ఏ కేసు లేకుండా కాపాడిన ఎమ్మెల్యే పార్థన్న ఈ వసూళ్లు రాజా లను కాపాడ లేరా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వసూళ్ల దందాకు మన ఎమ్మెల్యే ఏం మాటలు చెప్తారో వేచి చూడాలి మరి.

## అప్పుల బాధ తాళలేక యువరైతు ఆత్మహత్య..

**హాలహర్వి, మేజర్ న్యూస్ :**



ఆత్మహత్య చేసుకున్న రైతు శ్రీనివాస్

మండల కేంద్రమైన హాలహర్వికి చెందిన వెంకన్న,మల్లమ్మల కుమారుడు శ్రీనివాస్ (32) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. హాలహర్వి పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం హాలహర్వి కి చెందిన వెంకన్నకు నలుగురు కుమారులు కాగా మొదటి కుమారుడికి భార్య లక్ష్మీ ఇద్దరు పిల్లలు సంతానం. అయితే గత రెండేళ్లుగా మిరప పంట సాగు చేసుకుంటున్న శ్రీనివాస్ ధరలు లేకపోవడం పంట కూడా దిగుబడి తగ్గి అప్పులు పెరిగిపోవడంతో పంటకు చేసిన 8 లక్షల అప్పును తీర్చలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై చంద్ర కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు.

# జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

ద్ర సమీక్ష మండలి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యేలు గౌరు చరిత, జయ నాగేశ్వరరెడ్డి, పార్థసారథి, కెఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, విరుపాక్షి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందు కు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పేదరిక నిర్మూలనకు సంబంధించి పి4లో కర్నూలు జిల్లా ముందంజలో ఉండాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు పోలవరం ప్రాజెక్టు 2027డిసెంబరు నాటికి పూర్తి చేసేందుకు ప్రభు త్వం ప్రయత్నిస్తుందన్నారు. గత ఐదేళ్లలో లాఅండ్‌ఆర్డర్ అస్థవ్యస్తంగా తయారైందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్టును సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టు మీద ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలే దన్నారు. కర్నూలు జిల్లాకు హెచ్ఎన్ఎస్ఎస్ జీవననాడి ఒక వరమని పేర్కొన్నారు. ఏ ప్రాజెక్టుకు కేటాయించని విధంగా హెచ్ఎన్ఎస్ఎస్‌కు రూ.3,240కోట్లను సిఎం చంద్రబాబునాయుడు కేటాయించారన్నారు. జిల్లాపరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఇరి గేషన్ మంత్రి మన కర్నూలు జిల్లాకు ఇంచార్జ మంత్రిగా ఉండడం సంతోషించే విషయమన్నారు. పరిశ్రమలకు సంబంధించి ఇద్దరం జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. పిఆర్‌సి సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ మిర్చి పంట అధికంగా పండించడం వలన నిల్వ చేసుకోవడం కష్టంగాఉందని నిల్వ చేసుకునేందుకు రైతులకు గుంటూరుకు వెళుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకుని కర్నూలు మార్కెట్‌యార్డులో అసంపూర్తిగా ఉన్న కోల్డ్ స్టోరేజ్‌ను వెంటనే పూర్తి చేయాలని కోరారు. అలాగే కృష్ణా యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలులోనే ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ ఇరిగేషన్ పరంగా జిల్లాకు కొన్ని ప్రాజెక్టులు అవసరం ఉందని వేదావతి ప్రాజెక్టు మొత్తం రూ.1900కోట్లతో చేపట్టాల్సి ఉండగా ఇప్పటికి రూ.110 కోట్లతో పనులు జరిగాయన్నారు. జిల్లాలో 35ట్యాంకులు ఉంటే 33ట్యాంకులను మార్చి 15నాటికి నీటితో నింపడం జరిగిందని వివరించారు. పందికోన రిజర్వాయర్‌కు రూ.250కోట్లు ఖర్చు చేస్తే 40వేల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చున్నారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి ఫోటోలు ఉండేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఆదోని పట్టణానికి ఇరిగేషన్‌కు సంబంధించి ప్రాజెక్టు లేనందు వలన చాలా ఇబ్బందిగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నీళ్లు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల దోపిడీపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆర్‌డిఎస్, గుండ్రేవుల, వేదావతి ప్రాజెక్టులను పూర్తి చేసే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నాడని పేర్కొన్నారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టులో మోటర్లు దొంగతనం జరిగాయని సంబంధిత దొంగలను పట్టుకుని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని గువ్వలదొడ్డి చెరువుకు 20సం॥ల నుండి సహాయం చేయడం లేదని వివరించారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం మిర్చి అమ్ముకోలేని పరిస్థితిలో ఉన్నారని వీటిని నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్‌లు కూడా లేవని సంబంధిత పంటను ఎగుమతి చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. జొన్నపంట కొనుగోలు చేయాలని కోరారు. దేవనకొండ మండలంలో 25చెరువులకు హెచ్ఎన్ఎస్ఎస్ నీరు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కోడుమూరులో వారం,10రోజులకు నీరు వస్తున్నాయని చుట్టూ నీరు ఉన్నా నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. దేవమ్మ మడుగులో తెలంగాణకు చెందిన వారు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ఓర్వకల్లు, కల్లూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. శనగ, పొగాకు పంట గతంలో కంటే ఎక్కువగా వేశారని వాతావరణ పరస్థితుల కారణంగా పంట సరిగా రాక నష్టపోయారని పేర్కొన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా జిల్లాకు 40టిఎంసిలు ఉండగా కేవలం 8టిఎంసిలు మాత్రమే ఉన్నాయన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ 68చెరువులు నింపే కార్యక్రమంలో భాగంగా అన్ని చెరువులను నింపడం జరిగిందని అయితే జొన్నగిరి చెరువుకు మాత్రం నీరు ఇవ్వలేకపోతున్నామని పేర్కొన్నారు. పందికోన రిజర్వాయర్ సగ భాగం మాత్రమే పూర్తయిందని ఎడమ వైపు లిఫ్ట్ ఏర్పాటు పనులు పూర్తయితే మూడు నియోజకవర్గాలకు నీటి సమస్య ఉండదన్నారు. జడ్‌పి చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ జూరాల నుంచి 17టిఎంసిలు శ్రీశైలం ప్రాజెక్టుకు వచ్చాయని అయినా ప్రస్తుతం సాగు,తాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నీటి స్టోరేజ్ రిజర్వాయర్ లేకపోవడం వలనే ఈ సమస్య తలెత్తుతుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, హార్టికల్చర్, వైద్య, ఆరోగ్యం, విద్య తదితర అంశాలపై చర్చ జరిగింది. సమావేశానికి ముందుగా సమగ్ర శిక్ష పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు 193మందికి ఉచిత ఉపకరణాలను అందచేశారు. ఈ సమావేశంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## హంద్రీనీవా,ఎల్ఎల్సి కెనాల్ల ద్వారా చెరువులను నింపండి..

**వేదావతి,నగరడోన రిజర్వాయర్ లకు నిధులు కేటాయించండి..**



మంత్రి నిమ్మలకు వినతిపత్రం అందిస్తున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**ఆలూరు,మేజర్ న్యూస్ :** కర్నూల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు కు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మెన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ,రామచంద్ర నాయుడు దంపతులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంగళవారం పత్తికొండ మండలం దూదేకొండ గ్రామ సమీపంలో గల హంద్రీ నీవా కాలువ దగ్గర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షతన నీటి పారుదల శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి, ఎమ్మెల్యేలు శ్యామ్ బాబు, దస్తగిరి,ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి,శాలివాహన కార్పొరేషన్ ఛైర్మెన్ తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి,జాయింట్ కలెక్టర్ నవ్య లతో కలిసి అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మంత్రికి వినతిపత్రం అందిస్తూ ఆలూరు నియోజకవర్గం లోని వేదావతి నగర డోన ప్రాజెక్టులను పూర్తిచేసి ఆయా మండలాల్లోని తాగునీటి మరియు సాగునీటి అవసరాలను తీర్చవలసిందిగా కోరారు.అలాగే దేవనకొండ మండలం పి. కోటకొండ గ్రామంలో చిన్నోని చెరువును హంద్రీనీవా నీటితో నింపవలసిందిగా కోరారు. దేవనకొండ మండలంలోని పి. కోటకొండ క్రాస్ రోడ్డు నుండి బేతపల్లి వరకు మరియు పుల్లాపురం నుండి తెర్నేకల్ వరకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## పీఎం సూర్యఘర్ పథకంతో మేలు

**: మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్**



పథకం గురించి వివరిస్తున్న మండల ప్రత్యేక అధికారి రహమాన్

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని బండి ఆత్మకూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని బి కోడూరు సచివాలయంలో విద్యుత్ శాఖ ఏ ఈ , ఈ ఓ ఆర్డి రామ కృష్ణవేణి తో కలిసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ,విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రతీ ఇంటిపై సూర్యఘర్ వెలుగులతో నింపుకోవాలన్నారు.సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకుని ఉచితంగా విద్యుత్ను గృహ అవసరాలకు వినియోగించుకుంటే విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. లబ్ధిదారులు రూ.2 లక్షల విలువైన 3 కిలోవాట్ల సోలార్ ప్యానెళ్లను ఇంటి కప్పుపై ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం గరిష్ఠంగా రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందన్నారు. మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందవచ్చున్నారు. లబ్ధిదారులు 10 శాతం వాటా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలుతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**డోన్రూరల్, మేజర్న్యూస్:** మండల పరిధిలోని వెంకటనాయునిపల్లె గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం పాఠశాల వార్షికోత్సవం మరియు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ హాజరైయ్యారు. గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం రంగనాథ్, ఎస్ఎంసి ఛైర్మన్ రామకృష్ణ, సిఆర్పి వెంకటేశ్వరమ్మ, డిపిఈపి పాఠశాలహెచ్ఎంఉమాదేవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు

**వెల్దుర్తి, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో ఐసిడిఎస్ అంగన్వాడికేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈనెల 8వ తేది నుండి 22వ తేది వరకు 7వ పౌష్టికాహార, పక్షత్సవాలను నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ పి.లుక్ అన్నారు. మండల పరిధిలోని వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల గోవర్ధనగిరి సెక్టార్, రామళ్ళకోట సెక్టార్లకు సంబంధించి మంగళవారం రామళ్ళకోట గ్రామంలోని సచివాలయం నందు 7వ పౌష్టికాహార, పక్షత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పి.లుక్ మాట్లాడుతూ గర్భవతులకు 1000 కేర్ గురించి వివరించి, అర్లీ రిజిస్ట్రేషన్ గురించి, నమోదైనప్పటి నుండి నాలుగు ఆరోగ్య తనిఖీలు, టిడి, ఐరన్, క్యాల్షియం అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చేటువంటి అదనపు పౌష్టికాహారం గురించి, పాలు, గుడ్డు, సంపూర్ణ పోషణ కిట్ల గురించి వీటిని వారు భుజించాలని, నియమాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సుఖ కాన్పుల కోసం ప్రణాళికలు రూపొందించుకోవడం గురించి వివరించారు. అనంతరం గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీదేవి, సరస్వతి, ఆయా అంగన్వాడి కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ పి.లుక్

## రుణ ప్రణాళిక సర్వేను వేగవంతం చేయండి



ఆన్లైన్లో వివరాలు పరిశీలిస్తున్న అధికారి

**ఉయ్యాలవాడ, మేజర్న్యూస్ :** పొదుపు సంఘాల సభ్యుల రుణ ప్రణాళిక సర్వేను వేగవంతం చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి శివచంద్రాయుడు సూచించారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సీసీలతో మాట్లాడారు. మండలంలోని 535 సంఘాల్లో ఉన్న సభ్యులు, వారి కుటుంబ వివరాలు సేకరించాలని అన్నారు. వారు ఇది వరకు ఎంత రుణం తీసుకున్నారు, రుణం చెల్లింపును రెగ్యులర్గా చేస్తున్నారా లేదా, వారికి కొత్త రుణం అవసరం ఉందా లేదా లాంటి సమాచారాన్ని సేకరించడానికి మండల పరిధిలో 99 మంది ఎన్యూమరేటర్లను నియమించామని అన్నారు. అనంతరం సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలాల్లో సాగుతున్న సర్వేను ఆన్లైన్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు గంగన్న, ఆదినారాయణ, వీవోఏలు మధు, మాబూసా, తదితరులు పాల్గొన్నారు.

## సుంకేశ్వరిలో రీసర్వేపై అవగాహన సదస్సు





ర్యాలీ నిర్వహిస్తున్న రెవిన్యూ సిబ్బంది

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో భూములు రీసర్వేపై రెవిన్యూ అధికారులు మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం రీసర్వే అవగాహన సదస్సులో తహశీల్దార్ రవి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్నటువంటి భూములుంటే సర్వే చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల్లో రీసర్వేపై ఉన్న అపోహలను తొలగించడానికి అవగాహన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కు రన్న, డిప్యూటీ తహశీల్దార్ సరస్వతి, మండల సర్వేయర్ అశోక్, డిఐఎస్ శ్రీనివాస్రావు, విఆర్ఓలు ఆనంద్, ప్రభాకర్, గ్రామ సర్వేర్లు తిమేష్, బీరప్ప, చిట్టిరెడ్డి, శేఖర్ నాయక్, అనూష, శోభ, హేమచంద్ర, ఉరుకుంద ఆచారి, నాగమణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బాలున్ని దిగి మింగిన ఎల్లెల్సీ కాలువ

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలోని చిన్నకడుబూరు గ్రామానికి చెందిన బోయబోడ్డ హనుమంతు బోయనాగలక్ష్మి దంపతులకు జన్మించిన నాల్గవ కుమారుడు హనుమేష్ వయస్సు (11)అనే బాలుడు మంగళవారం ఆదోని కాలువ బ్రిడ్జివద్దకు వెళ్లాడు. అయితే ఎల్లెల్సీ కాలువలో కొంత మంది పిల్లలు ఈత కొడుతున్న విషయాన్ని గమనించిన హనుమేష్ కూడా తాను కూడా మిగతా పిల్లలు మాదిరిగా ఈత కొట్టడానికి నీటి కాలువలోకి దిగడం జరిగిందని మృతిని తల్లి దండ్రులు తెలిపారు. అయితే కాలువలోకి దిగిన బాలునికి సక్రమంగా ఈత రాకపోవడంతో నీటిలో మునిగిన బాలుడు ఎంతకు బయటకు రాకపోవడంతో ఇది గమనించిన మిగతా పిల్లలు వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో బాలున్ని తల్లిదండ్రులు తో పాటు మిగిలిన వారు కూడా కాలువ గట్టు వెంబడి వెతకడం ప్రారంభించారు. ఆదోని బ్రిడ్జికి అర కిలో మీటర్ దూరంలో ఉన్న మరో బ్రిడ్జివద్ద ఉన్న పెద్ద షెట్టర్ వద్ద బాలుడు మృతి దేహం కన్పించడం జరిగిందని పిల్ల వాని తల్లిదండ్రులు బొడ్డహనుమంతు. నాగలక్ష్మి లు తెలిపారు. తమ కుమారుడు మూగవాడు కావడంతో కాలువలో ఈత కొడుతున్న మిగతా పిల్లలుకు ఏమి చెప్పక నీటిలో మునిగి శవమై తేలాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.





ఎల్లెల్సీ కాలువలో పడి బాలుడు మృతి

## బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరం

**– జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతికళ**



స్టాల్స్ను పరిశీలిస్తున్న డాక్టర్ శాంతికళ

**కల్లూరు, మేజర్న్యూస్ :** పిల్లలకు 6నెలల వరకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతికళ అన్నారు. మంగళవారం కల్లూరులోని 9వ అంగన్వాడి సెంటర్లో పోషకాహార పక్షోత్సవాల్లో డాక్టర్ శాంతికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోషకాహార పక్షోత్సవాలను ఈ నెల 8నుండి 22వ తేదీ వరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు సమన్వయంతో గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పిస్తారన్నారు. జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మాతృ,శిశు మరణాలను నివారించవచ్చన్నారు. అనంతరం స్టాల్స్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అనురాధ, అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** మే 15నుండి 18వ తేదీ వరకు తిరుపతిలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నక్కీలెనిన్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిఆర్ భవన్ నందు మహాసభల వాల్పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని అయితే అధికారం చేపట్టి 11ఏళ్లు కావస్తున్నా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండ యువతను మతం పేరుతో రెచ్చగొడుతూ పెడదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్సిపై మొదటి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నోటిఫికేషన్ మరిచిపోయారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కావున యువతలో ఉద్యమస్ఫూర్తి నెలకొల్పడానికి తిరుపతిలో మే 15నుండి 18వరకు జరిగే అఖిల జాతీయ యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు బీసన్న, రాజు, నగర అధ్యక్షులు నాగరాజు, నగర సహాయకులు చంటి, ముని స్వామి, అఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.





పోస్టర్లు విడుదల చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

## ఘనంగా వెంకటేశ్వరస్వామి ఆలయ
# వార్షికోత్సవ వేడుకలు



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించి మూడు సంవత్సరాలు పూర్తి కావడంతో తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు నరసింహా ఆచారిల బృందం వేదమంత్రాలతో విశేష ద్రవ్య పంచామృత అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా గణపతి పూజ, పుణ్యావచనం, విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం, అకురార్పణ పూజలను నిర్వహించి ధ్వజారోహనం చేశారు. ఐదు రోజులు పాటు జరిగే ఈ వేడుకలకు అంకురార్పణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.

## పిఎంఎజివై ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు
# ప్రణాళికలు రూపొందించండి



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన కింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు 19గ్రామాలు ఎంపిక చేశామని అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గ్రామ సర్పంచ్‌లు, ఎంపీడీఓలను సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన పథకంపై గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షమ అధికారిణి చింతామణి, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన కింద ఆదర్శ గ్రామాలుగా అభివద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికల రూపొందించాలని అధికారులు, సర్పంచ్‌లను ఆదేశించారు. 19గ్రా మాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యే క శ్రద్ధ తీసుకోవాలన్నారు. సంసద్ ఆదర్శ్ గ్రామీణ యోజన కింద గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సంబంధిత పార్లమెంట్ సభ్యులు వారి పదవి కాలంలో ఒక్కొక్క గ్రామాన్ని తీసుకుని అభివృద్ధి చేసేవారన్నారు. చాగలమర్రి మండలంలోని మద్దూరు, పెద్దబోధనం, పాణ్యం మండలంలోని చెందిన గోనవరం, కొండజూటూరు, జూపాడుబం గ్లా మండలంలోని గణపురం, నంద్యాల మండలం లోని రాయమాల్పురం, రుద్రవరం మండలంలోని పెద్దకంబలూరు, వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురం, గోస్పాడు మండలంలోని సాంబవరం, పసురపాడు, బేతంచెర్ల మండలంలోని గోర్ల గుట్ట, కోవెలకుంట్ల మండలంలోని సౌదరదిన్నె తదితర గ్రామాలు ఆదర్శ్ గ్రామీణ యోజన కింద ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పదవ తరగతి, ఐటీఐ, డిప్లొమా చదివిన వారు ఎంతోమంది ఉన్నారని వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయవచ్చన్నారు.

# వైద్య సిబ్బంది.. రోగులకు అందుబాటులో ఉండాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని ఆయా విభాగాలలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ధన్వంతరి హాల్‌లో వివిధ విభాగాల హెచ్‌ఓడిలతో ఐవిఆర్ఎస్, ఎన్‌టిఆర్ వైద్య సేవ, ఈ హాస్పిటల్, పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ వైద్య సేవకు సంబంధించిన ఇంప్లిమెంటేషన్ ప్రాపర్‌గా జరిగేటట్టు చూసుకోవాలని సంబంధించిన హెచ్‌ఓడిలకు ఆదేశించారు. ఈ హాస్పిటల్‌లో ఇంప్లిమెంటేషన్ చేయడానికి పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించడం జరిగిందని ఓపి, ఐపి, డిశ్చార్జ్ అన్ని డేటాను ఈ హాస్పిటల్‌లో ఇంప్లిమెంటేషన్ మరియు మానిటరింగ్ చేయాలన్నారు. పేషెంట్‌కు సంబంధించిన ఈ హాస్పిటల్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డును ప్రతిష్టకంగా అమలు చేయాలన్నారు. ఈ నెల 19న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆసుపత్రి పర్యటన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ డా శ్రీరాములు, డా సీతారామయ్య, సిఎస్ఆర్ఎంఓ డా వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ సింధుసుబ్రమణ్యం, హెచ్‌ఓడీస్ డా శ్రీనివాసులు, డా లక్ష్మీభాయి, డా మాధవి శ్యామల, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా శివబాల నగాంజన్, డా కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడి మల్లేశ్వరమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డా వెంకటేశ్వర్లు

## 93 శాతం పూర్తయిన 10వ తరగతి మూల్యాంకనం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని సబ్జెక్టుల మూల్యాంకనం మంగళవారంనాటికి 178466 పేపర్ల మూల్యాంకనం జరిగిందని డిఈఓ యస్ శ్యామ్యూల్‌పాల్ తెలిపారు. దీంతో ఆరురోజులకు గాను 93శాతం పూర్తయిందని పేర్కొన్నారు. మిగిలిన ఏడుశాతం పేపర్లను బుధవారం(నేడు) పూర్తి చేయడం జరుగుతుందని, మూల్యాంకన కేంద్రంలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో మూల్యాంకనం ప్రారంభమైందని మూల్యాంకన విధుల్లో చీఫ్ ఎగ్జామినర్లు 114 మంది, 682మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 215మంది స్పెషల్ అసిస్టెంట్లు హాజర య్యారు. ఓపెన్ ఇంటర్మీడియట్ మూల్యాంకనానికి సంబం ధించి 100శాతం పూర్తయిందని ఓపెన్ ఇంటర్మీడియట్ 16220పేపర్లు వచ్చాయి. ఇద్దరు ఏసీఓలను, 106మంది ఏఈలను, 21మంది సిఈలను, 20మంది స్పెషల్ అసిస్టెంట్లతో స్పాట్ వాల్యుయేషన్ పూర్తి చేయడమైందన్నారు. హాజరైన వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా విద్యాధికారులు పర్యవేక్షించారన్నారు.

## పల్లె ఆణిముత్యం
# చింతల వంశీకృష్ణకు దక్కిన డాక్టరేట్




**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మారుమూల పల్లెలో చదివిన కొందరు విద్యార్థులు ప్రతిభకు కొదవలేదని చూపించారు. ఎల్‌కెజి నుంచి పిజి వరకు ఎక్కడా మార్కులు తగ్గకుండా తన ప్రతిభా పరంపరను కొనసాగిస్తూ చింతల వంశీకృష్ణ అరుదైర గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. మండలంలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన విలేఖరు ఓబులేసు కుమారుడు వంశీకృష్ణ క్లీనికల్ రీసెర్చ్ పబ్లిక్ హెల్త్ ఫార్మకాలజీ క్లీనికల్ ఫార్మసీ ఫార్మకోవిజిలెన్స్‌లో ఆరు సంవత్సరాలలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ కోర్సులో అత్యంత ప్రతిభ కనబరిచి ఎస్‌కె యూనివర్సిటీ, ఎస్ఎల్‌వి సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రతినిధుల ద్వారా పొద్దుటూరు పట్టణంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టరేట్ పట్టా అందుకున్న చింతల వంశీకృష్ణను పలువురు అభినందించారు. గ్రామంలోని ఉషోదయ హైస్కూల్‌లో 10వ తరగతి వరకు చదివి 9.8 గ్రేడ్స్ సాధించి శిరివెళ్ల ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదివి 9.7 గ్రేడ్ సాధించారు. నేడు డాక్టర్ ఆఫ్ ఫార్మసీలో 9.3 గ్రేడ్‌తో తన ప్రతిభను కొనసాగించి డాక్టరేట్ అందుకుంటున్నారు. కార్పోరేట్ కోచింగ్ లేకున్నా డాక్టరేట్ పొందడం అభినందించదగ్గ విషయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఐఎన్‌టియుసి బలోపేతానికి కృషి చేస్తా




సమావేశంలో మాట్లాడుతున్న సుంకన్న

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఐఎన్‌టియుసి బలోపేతానికి శక్తివంచన లేకుండ కృషి చేస్తానని జిల్లా కార్యదర్శి సుంకన్న అన్నారు. మంగళవారం నగరంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకన్న మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. చట్టపరంగా కార్మికులకు రావాల్సిన హక్కులపై అవగాహన కల్పిస్తూ కార్మికులను చైతన్యం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నగర ప్రధాన కార్యదర్శి గోవిందు, నాయకులు శేఖర్, మోదిన్ బాషా, ఎంవి రాజు, వెంకటేశ్వర్లు, జయరాంపాల్గొన్నారు.

## మండల విఆర్‌ఓ సంఘం అధ్యక్షుడిగా మల్లారెడ్డి ఎన్నిక



**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ మండల విఆర్‌ఓ సంఘం అధ్యక్షుడిగా మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ నందు డోన్ మండల గ్రామ విఆర్‌ఓలు కలిసి సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో మండల విఆర్‌ఓ అధ్యక్షుడిగా మల్లారెడ్డి, ఉపాధ్యక్షుగా రామకృష్ణారెడ్డి, సెక్రటరీగా మంజుల, జాయింట్ సెక్రటరీగా గోవిందు, ట్రెజరర్‌గా అబ్దుల్‌యూనస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదప డతాయని టిడిపి నాయకులు విశ్వేశ్వం రెడ్డి అన్నారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండలంలోని నన్నూరు గ్రామంలో రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలను సోమవారం ప్రారంభించి మంగళవారం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూల క్రీడా స్ఫూ ర్తితో క్రీడలను ఆడాలన్నారు. ఓడిన వారు కుంగిపోకుండ తదుపరి మ్యాచ్‌కు సన్నద్ధం కావాలన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ పోటీల్లో 20జట్లు పాల్గొన్నాయి. పోటీలను మ్యాట్ మీద నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతకు నన్నూరు బాలాజీ వైన్ షాప్ రూ.30వేలు, రెండో బహుమతి రూ.20వేలు జనసేన పార్టీ నాయకులు, మూడో బహుమతి రూ.15వేలు దాత బోయలద్దగిరి చిరంజీవి, నాల్గో బహుమతి రూ.10వేలను మండ్ల సురేష్, తోట దుర్గా ప్రసాద్, ఐదో బహుమతి రూ.5వేలను తాటిపాడు శివలు అందచేశారు. క్రీడాకారులకు భోజన వసతిని కరీంఖాన్ కల్పించారు. టిడిపి నాయకులు విజేయుడు, పటేలా మోహన్, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బుజ్జప్ప, భూపాల్‌రెడ్డి, తిమ్మారెడ్డి, మద్దిలేటి, హసన్, ఖాజా, సర్కార్, షంషుద్దీన్, జనసేన నాయకులు వేణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** గోవిందపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్రాజెక్టుకు తమ భూములను లీజునకు ఇచ్చేందుకు అంగీకరించిన 15 మంది రైతులకు చెక్కులు పంపిణీ చేసినట్లు డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌బాబు మంగళవారం తెలిపారు. 23.21 ఎకరాల భూమికి ఒక్కోక్క రైతుకు రూ.32 వేల చొప్పున చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ కంపెనీ ప్రతినిధి నరేంద్ర చౌదరి, పొలాల రైతులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి – ఎడిఎ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం కాలంలో రైతులు పంటల సాగులో అధికంగా రసాయనాలను వినియోగిస్తున్నారని, నేలకు, ప్రజలకు ముప్పు వాటిల్లే రసాయనిక వ్యవసాయానికి స్వస్తి పలికి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఎడిఎ ఆంజనేయ. ఏఓ విష్ణువర్ధన్ రెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు, వ్యవసాయ శాఖ అనుబంధ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ పంటల సాగులో రసాయనాలు అధికంగా వాడడం వల్ల భూమి కలుషితమై భూసారం తగ్గిపోతుందని, తద్వారా పెట్టుబడుగులు పెరిగి దిగుబడులు తగ్గుతాయన్నారు. అలాగే రసాయనాలతో పండించిన ధాన్యాలను తినడం ద్వారా మనుషులు ఆరోగ్యాన్ని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పిస్తు ప్రకృతి వ్యవసాయం గురించి వివరించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడమే కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన ధాన్యం తినడం ద్వారా రోగాలు దరి చేరవని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన ఉత్పత్తులను ప్రతి సోమవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో , తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో అందుబాటులో ఉంచడం జరిగిందని ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2025వ సంవత్సరానికి సంబంధించి ప్రకృతి వ్యవసాయ కార్యచరణను సిద్దం చేసి అధిక సంఖ్యలో రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్టికల్చర్ అధికారి చందన, ఎస్సార్పి నరేంద్రగౌడు, గ్రామ వ్యవసాయ సహాయకులు, వెలుగు సిసి , సిబ్బంది, పొదుపు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేలవారిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పరిశీలించారు.బండి ఆత్మకూరు తో పాటు మండల పరిధిలో ఉన్న కడమలకాల్వ గ్రామాలలో నేలవారిన పంటలను సందర్శించారు. గాలి, అకాల వర్షంతో చేతికి వచ్చిన పంట పడిపోయి నష్టపోయామని తమకు ప్రభుత్వం నుండి సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారికి రైతులు అభ్యర్థించారు. రబీ సీజన్లో వరి పంటను వేసుకోవద్దని ఆరుతడి పంటలు వేసుకోమని నెత్తి నోరు మొత్తుకొని చెబుతున్న మా మాట వినరు. మీరు పంటలు వేసుకునేటప్పుడు మాకు చెప్పరు! ఏ పంటలు వేసుకునేది అని కూడా చెప్పరు, అసలు మీరు ఎవరిని అడిగి వరి పంటలు వేసుకున్నారు అంటూ జిల్లా వ్యవసాయ అధికారి రైతులను ఎదురు ప్రశ్నించడంతో వారు తెల్ల మొహాలు వేయాల్సి వచ్చింది. పంటలకు సంబంధించిన అంచనాలను తయారు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.నేలవారిన పైరులకు సంబంధించి మాత్రమే అంచనాలు తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆర్థిక సాయానికి సంబంధించి పైనుండి ఇలాంటి ఉత్తర్వులు ఇంకా రాలేదని ఉత్తర్వులు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.అంతకంటే ముందు బండి ఆత్మకూరు లో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ సిబ్బంది తి కలిసి ప్రస్తుత వ్యవసాయంలో అధిక రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తున్నారని తద్వారా ఆహారధాన్యాలు, కూరగాయాలు మరియు భూమి విషపూరితం అవుతుందని మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయంపై అసక్తి చూపేలా వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు,వెలుగు సిబ్బంది పనిచేయాలని ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్య విలువలు పెంచుకోవాలని , నేల వాతావరణ కాలుష్యం తగ్గించవచ్చని తెలిపారు. అలాగే వరి పంటలో ఎక్కువగా నంద్యాల సోనా మరియు కర్నూలు సోన తో పాటు అందరూ కూడా దేశవాళీ వరి పంటను వేసుకోవాలి దేశవాళీ వరి పంటను వినియోగించుకోవడం ద్వారా మనకు పోషకాలు సమవృద్ధి గా ఉండి ఆరోగ్యం బాగు పడుతుంది అలాగే మంచి ఆదాయం కూడా పొందవచ్చు అన్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి నరేంద్ర రెడ్డి, మండల వ్యవసాయాధికారి స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.

# 78 ఏళ్ల వృద్ధుడికి

## హెర్నియాలోకి వెళ్లి పగిలిన ఎపెండిక్స్

- అత్యంత అరుదుగా సంభవించే ఆరోగ్య సమస్య
- కర్నూలు కిమ్స్‌లో వెంటనే గుర్తించి అత్యవసర చికిత్స
- గుండె శస్త్రచికిత్స జరిగిన వృద్ధుడికి నయం చేసిన డాక్టర్ జానకిరామ్



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సాధారణంగా ఎపెండిక్స్ అనేది బొడ్డుకు సమాంతరంగా కుడి వైపు ఉంటుంది. కానీ కర్నూలుకు చెందిన 78ఏళ్ల వృద్ధుడికి అది దాదాపు గజ్జల వరకు వచ్చింది. ఆ ప్రాంతంలో ఏర్పడిన ఒక హెర్నియాలోకి అది వెళ్లి పగిలిపోయింది. ఇది చాలా అరుదుగా సంభవించే ఆరోగ్య సమస్య. దీన్ని వైద్య పరిభాషలో ఎమియాండ్స్ హెర్నియా అంటారు. దీనికి తోడు ఆయనకు నాలుగేళ్ల క్రితం గుండెలో వాల్వు కూడా మార్చారు. దానివల్ల ఆయన రక్తం పల్చబరిచే మందులు వాడుతున్నారు. అలాంటి రోగికి శస్త్ర చికిత్స చేయాలంటే చాలా సవాలుతో కూడుకున్నది. అయినా కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎస్‌జె జానకిరామ్ శస్త్ర చికిత్స చేసి ఆయనకు నయం చేశారు. అందుకు సంబంధించిన వివరాలు డాక్టర్ జానకిరామ్ తెలిపారు. కర్నూలుకు చెందిన 78ఏళ్ల వృద్ధుడికి అత్యంత అరుదైన ఎమియాండ్స్ హెర్నియా వచ్చిందన్నారు. మామూలుగా అపెండిసైటిస్ వస్తే విపరీతమైన నొప్పి ఉంటుంది. కానీ అది బొడ్డు పక్కన ఉంటుందని ఈయనకు నొప్పి గజ్జల ప్రాంతంలో రావడంతో దాన్ని తొలుత పట్టించుకోలేదని కానీ నొప్పి ఎక్కువ కావడంతో కిమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు.. అక్కడ ఆయనకు సిటీస్కాన్ చేసి చూడగా అప్పటికే ఎపెండిక్స్ పగిలిపోయి ఉండడం అదికూడా హెర్నియాలో ఉండడంతో చాలా అరుదైన కేసుగా గుర్తించామని ఇది 0.1శాతం కేసుల్లో మాత్రమే కనిపిస్తుందన్నారు. రక్తం పల్చబరిచే మందులు ఆపాలి..అంత సమయం వేచి ఉంటే అప్పటికే ఎపెండిక్స్ పగిలిపోయింది.. ఆ తర్వాత ఓపెన్ పద్దతిలో హెర్నియాకు కూడా శస్త్ర చికిత్స చేశామన్నారు. ఇలాంటి కేసులు చాలా అరుదుగా ఉంటాయని అయినా దానిని విజయవంతంగా పూర్తి చేయగలిగామన్నారు.

# కుందూనదిలో గేదె కలేబరాన్ని తొలగించండి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఉయ్యాలవాడ – రూపగుడి గ్రామాల మధ్యలో ఉన్న కుందూనది వంతెన వద్ద గేదె కలేబరం మంగళవారం బయటపడింది. నదికి ఎగువన ఉన్న గ్రామాల నుంచి గేదె చనిపోయి కొట్టుకొని వచ్చింది. ఈ కారణంగా నదీ జలాలు పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం ఉంది. గడ్డిలో ఈ కలేబరం కూరుకుపోయి ఉండటం వల్ల దుర్వాసన విపరీతంగా వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఉయ్యాలవాడ గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఈ నీటినే అన్ని అవసరా లకు ఉపయోగిస్తారు. కాబట్టి ఏలాంటి ఇబ్బందులు జరగక ముందే గేదె కలేబ రాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



# జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్



శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేయిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత విస్తృతంగా చేపట్టారు. ఇందులో భాగంగా పోలీసులు వాహనాలు తనిఖీ చేసి అనుమా నితులను విచారణ చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు అన్నారు. వాహనాలు నడిపే సమయంలో లైసెన్స్, ధృవపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపరాదని తెలిపారు. సైబర్ మోసగాళ్ల బారిన పడితే 1930 ఫోన్ చేయడం లేదా ఎన్‌సిఆర్‌పి పోర్టల్ తెలియజేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శక్తి టీం బృందాలు పాఠశాలలు, కళాశాలలు, తదితర ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్‌తో పాటు శక్తి యాప్ ప్రయోజనాలను తెలియజేస్తూ మహిళల సెల్‌ఫోన్‌లలో రిజిస్ట్రేషన్ చేయించారు.

# వంట గ్యాస్ ధర పెంపు పై నిరసన




**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంట గ్యాస్‌పై రూ.50 పెంచడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ ఐడబ్ల్యు ఆధ్వర్యంలో సాయి బాబానగర్ వైఎస్ఆర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మిదేవి, నంద్యాల పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, ఏఐటీయుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, ఏఐటీయుసీ పట్టణ అధ్యక్షులు భూముని శ్రీనివాసులు, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు హరినాథ్‌లు పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాకముందు వంట గ్యాస్ ధర రూ.650 ఉండగా, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దశలవారీగా పెంచుతూ పోగా సబ్సిడీ పోను రూ.900 చేరడం జరిగిందని అన్నారు. సామాన్యుడు వంట గ్యాస్ కొనే స్థితి లేదని, ప్రస్తుతం మళ్లీ కట్టెల పొయ్యి మీదనే వంట చేసుకునే దుస్థితికి చేరిందని విమర్శించారు. ఇప్పటికీ దేశంలో నిత్యావసర ధరలు పెరిగి సామాన్యుడు తినలేని, కొనలేని పరిస్థితుల్లో ఉండగా వంట గ్యాస్ పెంపుతో ప్రజలపైన మరింత భారం పెరుగుతుందని అన్నారు. మహిళలకు అన్ని రకాలగా ఆదుకుంటామని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పాలన అని చెబుతూనే మరో వైపు పేద ప్రజలపై భారం మోపడం న్యాయమా అని ప్రశ్నించారు. వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు నంద్యాల సమితి సభ్యులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు.. అండగా



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** సొసైటీ ఫర్ వర్కింగ్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ హ్యూమన్ యాక్టివిటీస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా తలసేమియా వ్యాధితో బాధప డుతున్న చిన్నారులకు అండగా నిలవడం ఎంతో గర్వంగా ఉందని సొసైటీ వ్యవస్థాపకులు కొండా లోకేష్‌రావు అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ ఫర్ వర్కింగ్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ హ్యూమన్ యాక్టివిటీస్ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం నందు న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ కర్నూలు వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిడిఓ శ్రీనివాసరావుతో కలిసి సొసైటీ వ్యవస్థాపకులు కొండా లోకేష్‌రావు, సొసైటీ ట్రెజరర్ కొండా ప్రతాప్‌కుమార్‌లు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ రక్తదాన శిబిరంలో 73 మంది పాల్గొని తమ రక్తాన్ని దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎవ్వరైనా తలసేమియాతో బాధపడుతున్న వారు ఉంటే మా సంస్థను సంప్రదిస్తే న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ కర్నూలు వారి నుండి రక్తాన్ని ఉచితంగా అందిస్తామని సంస్థ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ తరపున సొసైటీ ఫౌండర్ కొండా లోకేష్‌రావు, ట్రెజరర్ ప్రతాప్‌కుమార్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రాశిపోగుల వెంకటేష్, కొండా విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో రాణించాలి



రవిమోహన్, వెంకటేశ్వర్లను సన్మానించిన సంఘం నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** మాదాసి, మాదారి కురువలు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి కేసి.మద్దిలేటి, టిడిపి నాయకులు అలేబాద్ పరమేష్, బత్తిన మునిస్వామిలు అన్నారు. డోన్ బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాది జె.రవిమోహన్‌ను, అదేవిధంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సమావేశ సభలో మంత్రివర్యులు టిజీ.భరత్, ఎంపి బస్తిపాటి నాగరాజు, కర్నూలు జిల్లా కలెక్టర రంజిత్‌భాష, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ కేజీ.గోవిందరెడ్డిల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ అధికార ప్రతినిధి కొచ్చెర్వు వెంకటేశ్వర్లు సేవకు ప్రతిఫలంగా సేవా ప్రశంస పత్రం అందజేశారు. దీంతో ఇరువురిని మంగళవారం ప్రసాద్ అధ్యక్షతన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేఘవర్ణుడు, పక్కీరప్ప, జయరాముడు, ఓబులేసు, బాలమద్దయ్య, శీను, మద్దయ్యలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

బుధవారం | 09 ఏప్రిల్ 2025

# అందరికీ ఇళ్లు పథకం ప్రభుత్వ గైడ్‌లైన్స్..



మాట్లాడుతున్న ఏ ఈ

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని గృహ నిర్మాణాల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న వారు గైడ్లైన్స్ తప్పనిసరిగాపాటించాలని హౌసింగ్ఏఈ విజయభాస్కర్ అన్నారు. గృహాల మంజూరు కొరకు పి ఎమ్ ఏవై పోర్టల్ లో అప్లోడ్ చేసి ఉండాలని అందులో తప్పనిసరిగా ఇంటి నిర్మాణ స్థల ధ్రువీకరణ పత్రాలు కుల ధ్రువీకరణ పత్రాలు మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జతపరచవలసిందిగా ఏఈ కోరారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు గృహ నిర్మాణ సంస్థ ఆదేశాలనుసారంగాస్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు, పొజిషన్ సర్టిఫికెట్ మరియు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తాసిల్దార్ కార్యాలయం నుండి పొందవలెనని తెలిపారు ఈ ప్రభుత్వం అందరికీ ఇల్లు అనే కార్యక్రమాన్ని పల్లెల్లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెండ్లను మంజూరు చేస్తారని ఇళ్ల నిర్మాణం కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలనుకుంటే సచివాలయంలో అప్లోడ్ చేసుకుని సంబంధిత ఏఈని కలవాలని హౌసింగ్ అయ్యే విజయభాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సిబ్బంది పాల్గొన్నారు.

# వేదావతి,నగరడోనకు నిధులు కేటాయించండి



మంత్రి నిమ్మలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వైకుంఠం జ్యోతి, ప్రసాద్ దంపతులు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు,పత్తికొండ నియోజకవర్గాల అభివృద్ధికి వేదావతి రిజర్వాయర్ కు నిధులు కేటాయించాలని టీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతిలు మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు.మంగళవారం పత్తికొండ మండలం లో హంద్రీనీవా కెనాల్‌లో చేపడుతున్న ఆధునీకరణ పనులను ఆయన పరిశీలించడానికి విచ్చేసిన మంత్రి నిమ్మలకు వైకుంఠం దంపతులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ప్రాపర్టీ టాక్స్ ఏక మొత్తంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కిషోర్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీ ఓ. 267ఉత్తర్వుల ప్రకారం ప్రాపర్టీ టాక్స్ ఏక మొత్తముగా 2025-26 సం,, నకు సంబంధించి చెల్లింపు చేసిన వారికి ఇంటిపన్నుపై మరియు ఖాళీ స్థలాల పన్నులపై 5% మినహాయింపు ఏప్రిల్-30 వరకు ప్రకటించబడిందన్నారు.ఈ అవకాశాన్ని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 100% ప్రాపర్టీ టాక్స్ సేకరణ సాధించేందుకు సహకరించాలని మరియు ఆళ్లగడ్డ అభివృద్ధికి సహకరించగలరని ప్రజలను ఆయన కోరారు.

# హత్యాయత్నం కేసులో నలుగురు అరెస్ట్



నలుగురి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మండలంలోని శ్రీనగర గ్రామం వద్ద వడ్డె రాంపుల్లయ్య అనే వ్యక్తిపై హత్యాయత్నం చేసిన కేసులో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సిఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డిలు తెలిపారు. వారి వివరాల మేరకు గోస్పాడు మండలం జూలెపల్లె గ్రామానికి చెందిన వడ్డె రాంపుల్లయ్య మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన షేక్ మెహతాజ్ అనే మహిళతో కలిసి మదనపల్లి గ్రామంలో ఉండగా పతకం ప్రకారం కారులో ఎక్కించుకుని వచ్చి శ్రీనగరం గ్రామ సమీపంలో రాళ్లతో, కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఆ కేసులో మెహతాజ్ తండ్రి ముల్లా కరీముల్లా, ఆమె భర్త షేక్ రసూల్, ఆమె తల్లి ఫాతిమాబి, మరొకరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 22న జరిగిన ఈ హత్యాయత్నం కేసులో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఆ నలుగురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

# గృహ దరఖాస్తుదారులు కుల, ఆదాయ పత్రాలు జతపరచాలి

**- అనుబంధ పట్టాను జతపరచాలి - హౌసింగ్ ఏఈ అరుణ్ కుమార్**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత హౌసింగ్ కార్యాలయంలో కుల ,ఆదాయ, పొజిషన్ సర్టిఫికెట్ లను అధికారులకు అందజేయాలని నందికొట్కూర్ అర్బన్ అండ్ గ్రామీణ గృహ నిర్మాణ శాఖ అధికారి అరుణ్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా గృహం నిర్మాణం మంజూరుకి దరఖాస్తు చేసిన అర్జీదారులకు తెలియచేయడం ఏమనగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద వెబ్ పోర్టల్ నందు అప్లోడు చేయవలసి ఉంటుందన్నారు. కాబట్టి గృహ నిర్మాణం కోసం దరఖాస్తుల లబ్ధిదారులు తప్పనిసరిగా ఇంటి నిర్మాణ స్థల ధ్రువీకరణ పత్రాలు, కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం అందజేయలని వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్, నంద్యాల జిల్లా మరియు ప్రాజెక్టు డైరెక్టర్, గృహ నిర్మాణ సంస్థ, నంద్యాల వారి ఆదేశానుసారం 'ఇంటి నిర్మాణ స్థల ధ్రువీకరణ పత్రాలు ( పి సి ఎస్ ), కుల ధ్రువీకరణ పత్రాలు మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు ఆర్జీదారుల వివరాలను తహశీల్దార్, ఆర్డీవో ఆత్మకూర్ డివిజన్ , మండల అధికారి ఇవ్వడం జరిగింది అన్నారు.కావున సంబంధిత అర్జీదారులందరు తక్షనమే మీ ఇంటి నిర్మాణ స్థల ధ్రువీకరణ పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలుమరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు సంబందిత సచివాలయం వీఆర్వో లేదా మండల తహశీల్దార్ ని సంప్రదించాలని వారు సూచించారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి.. గిత్త

**- స్టాఫ్ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి - వైద్యశాల సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం- ఎమ్మెల్యేలు సన్మానించిన వైద్య సిబ్బంది**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెరుగైన వైద్య సేవలు అందించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే గిత్తకు వైద్యశాల సిబ్బంది మరియు టిడిపి నాయకులు గ్రామ సర్పంచ్ పూలమాలవేసి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైద్యశాల సిబ్బంది మినిట్స్ పుస్తకంలో వైద్యశాలకు సంబంధించిన పరికరాలు మెడిసిన్ తదితర వాటిపై చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆశా వర్కర్లను కోఆర్డినేట్ చేసుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు అధిక శాతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. బ్రాహ్మణ కొట్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక చరిత్ర ఉందని అంతేగాక వైద్యశాలలో రోజుకు ఎన్ని ఓపిలు జరుగుతున్నాయని వైద్యశాల అధికారులు అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్‌నర్స్‌లు, వైద్యాధికారులతో కలిసి బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. వైద్యశాలలో పనిచేస్తే స్టాఫ్ నర్స్‌లా పనితీరు సరిగా లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పూల మాల వేసి శాలువతోకప్పి సన్మానించారు.ఈ సమావేశంలోవైద్యాధికారి సరిత, సిహెచ్ఓ నాగేశ్వరి, హోమియోపతి వైద్యాధికారిణి మాధవి, ఫార్మాసిస్ట్ ప్రవీణ్ కుమార్, గ్రామ టిడిపి నాయకులు కేశవరెడ్డి జయరామిరెడ్డి, మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి , మాజీ సర్పంచ్ ఖాలీల్ బేగ్, జయాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి

**- తహాశీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి పేదలు**



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** అర్హులైన నిరుపేదలకందరికి మూడుసెంట్ల స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు నగదు ప్రభుత్వ ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రమైన గోనెగండ్లలో నిరుపేదలు సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వంకు వ్యతిరేఖంగా నినాధాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నా ను ఉద్దేశించి సీపీఎం జిల్లా నాయకులు నాగేశ్వరరావు, మండల నాయకులు కరుణాకర్, నబిరసూల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో సర్వేలు జరిపామని ఎక్కడి సమస్యలు అక్కడే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే కార్యక్రమంలో బాగంగా ధర్నా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెలో పేదలకు మూడు సెంట్లు స్థలం, పట్టణాలలో రెండు సెంట్ల స్థలంను ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరారు. అనంతరం వినతి పత్రంను తహసీల్దార్ కుమారస్వామికి అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలో ప్రభుత్వ భూమి తక్కువ గా ఉందని ఉన్నచోట గుర్తించి లేని చోట ప్రభుత్వంకు నివేదిక పంపి ల్యాండ్ ఆకుపెన్సి పెట్టి అర్హులైన పేదలకు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, బజారి, హనుమంతు, సురేష్, మహబూబ్బి, కాజాపటేల్, షాహిన్బీ, పర్వీన్, ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపీపీ నిధులు ఎంపీటీసీలకు ఇవ్వాలి

**సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన ఎంపీటీసీలు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యులు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఎంపీపీ నిధులు ఎంపీటీసీల కేటాయించాలని పాములపాడు మండలానికి చెందిన ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యారు. ఎంపీపీతో సమావేశం అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీ సంబంధించిన గ్రాంటును ఎంపిటిసిలకు కేటాయించాలని నాలుగు సంవత్సరాలుగా కేవలం ఎంపీపీ నిధులు ఎంత వస్తున్నాయో చెప్పకుండానే పనులు చేశారని ఎంపీపీ నిధులు కేవలం ఎంపిటిసిల ద్వారా పనులు చేయించాలని వారుకోరారు. పేరుకే ఎంపిటిసిలమని ఎంపీపీ తన స్వార్థం కోసం పనులు అధికార పార్టీ నాయకులకు ఇస్తున్నారని ప్రజాప్రతినిధులుగా గెలిచిన ప్రయోజనం ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారులకు సచివాలయ బిల్లులు వేరే సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేదన్నారు కో..ఆప్టెడ్ మెంబర్ ముర్తుజావలీ మాట్లాడుతూ మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు చేయాలని అలాగే టాయిలెట్లు లేక మహిళలు ఇబ్బందులు గురి అవుతున్నారని మండల హెడ్ క్వార్టర్ లో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని అని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని తెలిపారు ఎంపీటీసీలు సర్వసభ సమావేశంలో టీ కాఫీలకు మాత్రమే ఉపయోగపడుతున్నారా అసహనం వ్యక్తం చేశారు. ఎంపీపీ ఫండ్స్ ఎంపీటీసీలకు కేటాయించేంతవరకు సర్వసభ్య సమావేశానికి వెళ్లేది లేదని చెప్పారు ఎంపిటిసిలు బషీర్ అహ్మద్, దుర్గాబాయి, సంజ పోగు అరుణ, నల్లమల్ల రమాదేవి, నాగ లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సుజల స్రవంతి కాల్వ ప్రాజెక్టుకు రూ.3,240కోట్ల బడ్జెట్ కేటాయింపు

(మొదటి పేజి తరువాయి)

అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టులలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు కూడ ఒకటిగా చేర్చడం జరిగిందన్నారు. మొన్న బడ్జెట్ కేటాయింపుల్లో కూడ ఏ ప్రాజెక్టుకు కేటాయించని విధంగా 3వేల 240కోట్ల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన కరెంట్ బకాయిలు కూడ ఈ ప్రభుత్వమే క్లియర్ చేసేవిధంగా బడ్జెట్లో నిధులను కేటాయించడం జరిగిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు విస్తరణ పనులను ఏప్రిల్, మే నెలలో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుందని, తదుపరి జూన్ మాసంలో వర్షాలు కురుస్తాయన్నారు. అందువలన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకుగాను 9 ప్యాకేజీలుగా విభజించడం జరిగిందన్నారు. 0నుండి 88కి.మీ., వరకు 1 ప్యాకేజీ 88నుండి 216కి.మీ., వరకు, 1 ప్యాకేజీ, 216 నుండి 400కి.మీ., వరకు 5 ప్యాకేజీలు పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 0 నుండి 75కి.మీ, వరకు 2 ప్యాకేజీలు మొత్తం 9 ప్యాకేజీలుగా విభజించి పనులను త్వరితగతిన అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి నీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారుల మీద, ఏజెన్సీల మీద ఉందన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి 10రోజులకు ఒకసారి సెక్రటేరియట్‌లో సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు, కోడుమూరు, గుంతకల్ ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాయకులు తుగ్గలి నాగేంద్ర, విష్ణువర్ధన్‌రెడ్డిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి

సూర్య
www.suryaa.com



# సర్వసభ్య సమావేశం వాయిదా

**సమావేశానికి ముక్కుమ్మడిగా ఎంపిటిసిలు గైర్హాజరు .. వెనుదిరిగిన అధికారులు సర్పంచులు**

**పాములపాడు మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ సమావేశానికి ఎంపీటీసీలు ముకుముడిగా గైర్హాజరయ్యారు. 11 గంటలకు సర్వసభ సమావేశం నిర్వహించాల్సి ఉండగా సుమారు 12:30 అయిన ఎంపీటీసీలు సమావేశం హాలులోకి రాలేదు ఎంపీడీవో వాళ్లతో మాట్లాడిన సమస్య కొలిక్కి రాకపోవడంతో చేసేది ఏమీ లేక ఎంపీడీవోచంద్రశేఖర్ సర్వసభ్య సమావేశం బుధవారానికి వాయిదా వేశారు దీంతో అధికారులు సర్పంచులు వెన్ను తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎంపీపీ తోగురు సరోజినీ వర్జినియాతో ఎంపీటీసీ సభ్యులు ప్రత్యేక సమావేశం అయ్యారు ఇప్పటివరకు మండలానికి ఎన్ని నిధులు మంజూరు అయ్యాయనివాటిని ఎందుకోసం ఖర్చు చేశారని నిధులపై ఎంపిటిసి లకు హక్కు ఉండదా అని ఎంపీపీని ప్రశ్నించారు.ఎంపీటీసీలుగా గెలిచిన వేరే వారికి పనులు అప్పజెప్పడంపై ఎంపిటిసిలుఆగ్రహంవ్యక్తం చేశారు. పెట్టుబడి పెట్టి పనులు చేస్తారని ఎంపీపీ వారి ప్రశ్నించగా అధికారపార్టీనాయకులు మాకు పనులు ఇవ్వాలికదాఅన్నారు.ఎంపీపీ నిధులలో వారికి గ్రాంట్ ఇవ్వకపో వడంపై ఎంపీపీపై అసహనం వ్యక్తంచేసి వెళ్లిపోయారు.


ఎంపీపీ తో మాట్లాడుతున్న ఎంపీటీసీలు


సమావేశంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

# కల్వరి కొండపై రస్తా పంచాయతీ

**డీఎస్పీ జోక్యంతో సద్దుమణిగిన రస్తా పంచాయతీ**


డీఎస్పీ , సిఐ తాహాసిల్దార్ స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండలం పరిధిలోనిమాసపేట గ్రామ పొలిమేర అయిన దిగువ పాడు గట్టు పైన ఉన్న ఆర్సిఎం కల్వరి కొండ గుడి దగ్గర ప్రార్థన స్థలం మాది అంటూ చర్చి వారు మరియు బజరంగ్దళ్ వారు ఇక్కడ పురాతన విగ్రహాలు బయటపడ్డాయి ఈ స్థలం హిందువులది అనివాగ్వాదం చేస్తుం డగా దీనిపై ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్ల గా డిఎస్పి రామాంజినాయక్, సిఐ సుబ్రహ్మణ్యం ఎస్ఐ ఓబులేసులు ప్రత్యేకంగా రస్తా ఏర్పరిచి ఎవరికి ఇబ్బంది కలగకుండా కల్వరి స్థలంపై వివాదాన్ని సద్దు మణిచారు మిడు తూరు ఎస్సై ఓబులేసును .దిగువ పాడు గ్రామం గట్టు పైన ఉన్న ఆర్ సీఎం కల్వరి కొండ చర్చి దగ్గర చర్చి స్థలాన్ని మిడుతూరు తహసిల్దార్ శ్రీనివాసులు మరియు ఎస్ఐ మధ్యాహ్నం పరిశీలించారు.సర్వేయర్‌ను పిలిపించి ఇక్కడ స్థలాన్ని పరిశీలిస్తామని తహసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరాజు, గ్రామ సర్వే జుబేర్, తదితర రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతోనే పోషక భద్రత సాధ్యం

**- ప్రతి రైతు చిరుధాన్యాలను సాగు చేసుకోవాలి**


మాట్లాడుతున్న ఎరువాక ప్రధాన కేంద్రం శాస్త్రవేత్త సుజాతమ్మ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రతి రైతు చిరుధాన్యాలను సాగు చేసుకోవాలని దీంతో ఆహార భద్రత, పోషక భద్రత సాధ్యం అవుతుందని ఎరువాక ప్రధాన కేంద్రం శాస్త్రవేత్త సుజాతమ్మ అన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రిసెర్చ్ వారి సహకారంతో ఎరువాక కేంద్రం కర్నూలు శాఖ వారి ఆధ్వర్యంలో చిరుధాన్యాల పై అవగాహన, మరియూ రైతు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో బాగంగా మంగళవారం మండల పరిధిలోని కులుమాల గ్రామంలో చిరుధాన్యాల పై అవగాహన, మరియూ రైతు శిక్షణా కేం ద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ జొన్న, సజ్జ, రాఉలు, సామ, ఊద, అరికలు, వరిగసాగు, మెళకువలు, పురుగు, తెగుళ్లు, మాజమాన్యం విలువ ఆధారిత ఉత్పత్తులు గురించి రైతులకు వివరించారు. మేలురకపు కలుపు యాజమాన్యం, మార్కెటింగ్ పద్ధతులను వివరించారు. రాగులలో కాల్షియం, సజ్జలలో ఇనుము, ప్రతికూల వాతవరణ పరిస్థితుల లో పెరుగుతాయని వివరించారు. చిరుధాన్యాల ప్రముఖ్యతను వివరించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు రవికిశోర్, ఏడీఏ మహుమ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత, గ్రామ ఉద్యన సహాయకులు రహీమ్, ఎప్పీవో సభ్యులు వెంకటేశ్వర్లు, రామాంజినేయులు, రైతులు పాల్గొన్నారు.

# సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఎన్‌సిడిసిడి సర్వే ఈ నెల ఆఖరుకు పూర్తి చేయాలని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి తెలియజేసారు. స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశడే సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాన్సర్ కొరకు అనుమానిత కేసులు నంద్యాల 222ఓపికి తప్పకుండా పంపించాలన్నారు. వ్యాధి నిరోదక టీకాలను వంద శాతం పూర్తి చేయాలన్నారు.గత నవంబర్ 24 నుండి ఈ ఏడాది ఫిబ్రవరి చివరి కల్లా టిబి కేసులు నమోదు అయిన వారి కుటుంబ సంబంధికులకు కూడా తప్పనిసరిగా మ్యాంటెక్ష్ పరీక్షలు చేయించాలన్నారు.కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్,అంజలి,సిహెచ్ఓ రమణమ్మ,సూపర్‌వైజర్ రామలింగారెడ్డి,ఎంఎల్‌హెచ్‌పి, ఆరోగ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


సమారేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి

# నూతన బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన ఖజా హుసేన్ సాహెబ్

**– బనగానపల్లె బార్ అసోషియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం**

**బనగానపల్లెరూరల్,న్యూస్:** బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు 2025 – 2026 సంవత్సరానికి గాను జరగవలసిన ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసి మంగళవారంనాడు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది ఎం. బాబావలి తెలిపారు. నూతన బార్ అసోషియేషన్ అద్యక్షునిగా ప్రస్తుతం అద్యక్షుడుగా ఉన్న సీనియర్ న్యాయవాది ఖాజా హుసేన్‌కు తిరిగి ఎన్నుకోవడం జరిగింది. జనరల్ సెక్రెటరీగా సీనియర్ న్యాయవాది శ్రీనివాసమూర్తి, వైస్ ప్రెసిడెంట్ జాకీర్ హుసేన్, జాయింట్ సెక్రెటరీగా ఎస్.ఎం.డి అల్లావుద్దీన్, కోశాధికారిగా విజయ భాస్కర్, లైబ్రేరీ సెక్రెటరీగా ముజఫర్ హుసేన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నూతన బార్ అసోషియేషన్ అద్యక్షుడుగా ఎన్నికైన ఖాజా హుసేన్ సాహెబ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సీనియర్ న్యాయవాదులకు మరియు జూనియర్ న్యాయవాదులకు మహిళా న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శిధిలావస్థలో ఉన్న ప్రస్తుత కోర్టు భవనమును నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎ.డి.ఎం, పిడిఎం కోర్టు మరియు సబ్ కోర్టు ఏర్పాటు చేయుటకు హైకోర్టు వారి దృష్టికి తీసుకెళ్లి త్వరగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.


ఎన్నికైన ఖాజా హుసేన్ సాహెబ్

# హంద్రీనీవా నుండి ఏబిసి కెనాల్ కు తూము ఏర్పాటు చేయండి



**చిప్పగిరి, మేజర్ న్యూస్ :** హంద్రీనీవా కెనాల్ నుండి ఏబిసి కెనాల్‌కు తూము ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని మాజీ జడ్పిటిసి మీనాక్షినాయుడు మంత్రి నిమ్మల రమానాయుడును కోరారు.మంగళవారం కర్నూల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మలకు వారు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏబిసి కెనాల్ చివరి ఆయకట్టు రైతులకు చాలా ఏళ్లుగా నీరందక పంటలు పండించడం లేదని హంద్రీనీవా కెనాల్ నుండి గుంతకల్లు దగ్గర తూము ఏర్పాటు చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని వారు కోరారు.అందుకు మంత్రి నిమ్మల స్పందిస్తూ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

అనంతరం బాలుర హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ నిర్వహించి విద్యార్థులకు భోజనం వడ్డించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయనరికార్డులను తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి వెళ్ళి వంట రూమ్‌లో భోజనాలను తనిఖీ నిర్వహించి రుచిగా ఉన్నాయా అని పరిశీలించారు. గుడ్లను తూకాలు వేశారు. తూకాలు తక్కువ ఉండడంతో సన్న సైజు గుడ్లు ఉన్నాయని ప్రిన్సిపాల్‌ను అడుగగా ఏజెన్సీ వాళ్లు ఇస్తున్నారని ప్రిన్సిపాల్ సమాధానమివ్వడంతో డిఈఓ ఫోన్‌లో మాట్లాడారు. ఇక నుండి సన్నసైజు గుడ్లు తీసుకోకూడదని ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, భోజనం నాణ్యతగా ఉండాలన్నారు. విద్యార్థినులతో ఆయన మాట్లాడుతూ, బాగా చదువుకోవాలని వారికి సూచించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల, ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్లలో రికార్డులను పరిశీలించి తనిఖీలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాల పేదలకు అందించే ఉచిత ఆహార పథకాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, ఆహార విషయంలో అధికారులు కక్కృతి పడకూడదన్నారు. ఏవైనా పొరపాట్లు జరిగితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఎంఈఓలు తిమ్మారెడ్డి, రమేష్, గోడౌన్ ఇంచార్జీ రఘురామిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కేజీబివి విద్యార్థులతో మాట్లాడుతున్న ఫుడ్ కమీషన్ ఛైర్మన్

# శాంతి భద్రతల విషయంలో రాజీ పడేది లేదు

**-పట్టణ సిఐ యుగంధర్ బాబు**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల విషయంలో రాజీ పడేది లేదని పట్టణ సీఐ యుగంధర్ బాబు నా అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చింతకుంట గ్రామంలో మంగళవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. ఆన్లైన్ మోసాలకు బలి కావద్దని సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తలు వివరించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడేది లేదని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పమన్నారు. పట్టణ ఎస్ఐ నగిన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


చింతకుంటలో ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

# హెూరాహెూరీగా సాగిన జిల్లాస్థాయి బండలాగుడు పోటీలు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం మారందొడ్డి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమలలో భాగంగా మంగళవారం ఆరు పళ్ళఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. హెూరాహెూరిగా సాగిన పోటీలో రాంపురం నల్ రెడ్డి, ఇందువాసి వీరేష్ గౌడ్ ఎద్దులు 3777 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలువగా రెండవ స్థానంలో బిఎల్కే వేంకటగిరి 3766.5 అడుగులు, మూడు, నాలుగు,ఐదు వంశీకృష్ణ ఇడుగోనిపల్లె,అరిసెపల్లి తిరుపతయ్య,బిఎల్కే వేంకటగిరి,దేవదాస్ బన్నూర్ ఎద్దులు తరువాతి స్థానంలో నిలిచాయి. పోటీలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి రూ.40000/–ప్రదాత కోడుమూరు టీడీపి సినియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్ రెడ్డి అందించారు. రెండవ విజేతకు బహుమతి ప్రదాత కే. కృష్ణమూర్తి రూ.30000/–అందించారు. మూడవ విజేతకు బహుమతి ప్రదాత నూతనపల్లె రంగా ప్రసాద్ రూ.20000/–అందించారు. నాలుగు ఐదు విజేతల బహుమతులు బహుమతి ప్రదాత ఎం. మధు రూ.15000/–రూ. 10000/–అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిక్రియ బాషా, పెద్ద సోమన్న, పాండు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ ను సద్వినియోగం చేసుకోండి

**పాములపాడు మేజర్ న్యూస్ :**

ప్రధానమంత్రి సూర్యఘర్‌ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కోఏడి రామ సుబ్రహ్మణ్యం మండల ప్రత్యేక అధికారి రాజు అన్నారు మంగళవారం స్థానిక ఎస్సీ కాలనీలో ప్రజలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలార్ ప్యానల్ ఎస్సీ ఎస్టీలకు పూర్తి ఉచి తంగా ప్రభుత్వం అందిస్తుందని ఇతరులకు సబ్సిడీపై అందిస్తున్నా రని పేర్కొన్నారు. ఇందుకోసం బ్యాంకుల నుంచి రుణాలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తు ను గృహ అవసరాలకు వినయించుకోగా మిగిలిన వాటిని యూని ట్ కి 2.90 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వివరించారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఇందుకోసం ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం కరెంటు బిల్లు ఉండాలని సూచించారు సోలార్ పై ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఈఓఆర్డి రంగనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కెసి ఆక్రమణలపై రెవెన్యూ శాఖ సర్వే

- ఆక్రమణల గుర్తింపు
- కెసి అధికారులు నీటి సంఘాల ప్రతినిధులు మౌన ముద్ర
- కాల్వ ఆళ్ళగడ్డ సబ్ డివిజన్‌దే
- డైవర్షన్ విధుల్లో రెగ్యులర్ సెక్షన్ ఎఇ
- ఆక్రమణదారులందరికీ నోటీసులు జారీ చేస్తాం
- తహశీల్దార్ శ్రీనివాసులు


కెసి కెనాల్ వంకను సర్వే చేస్తున్న దృశ్యం


జాతీయ రహదారిలో సర్వే


తహశీల్దార్ శ్రీనివాసులు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలోని కెసి కెనాల్ ఆక్రమణలపై రెవెన్యూ శాఖ సర్వే చేపట్టింది. గత రెండు రోజులుగా సూర్య దినపత్రికలో కెసి కెనాల్ కాల్వ ఆక్రమణలపై వరుస కథనాలు వెలువడటంతో రెవెన్యూ శాఖ స్పందించింది. కెసి కెనాల్ అధికారులు, ఆయకట్టు నీటి సంఘాల ప్రతినిధులు ఆక్రమణలపై నోరు మెదపడం లేదు. చాబోలు ఆయకట్టు నీటి సంఘం 25 ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ పరిధిలోకి వస్తుందని అధికారులు తేల్చారు. ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని నంద్యాల లోకో సెక్షన్ క్రిందకు కెసి కెనాల్ వంక వస్తుందని అధికారులు గుర్తించారు. ఆ సెక్షన్ ఎఇ నాగేశ్వరరెడ్డి ఉన్నతాధికారులు ఆయనను డైవర్షన్ క్రింద ఆత్మకూరు ప్రాంతానికి పంపారు. కెసి కెనాల్ వంక చాబోలు నీటి సంఘం పరిధిలోకి వస్తుండటంతో ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ పరిధి క్రిందకు వస్తుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో సూర్య వార్తా కథనాలపై ఉన్నతాధికారులు నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో నంద్యాల రూరల్ రెవెన్యూ అధికారులు మంగళవారం సర్వే చేపట్టారు. రూరల్ సర్వేయర్ శివ ప్రసాద్, విలేజ్ సర్వేయర్ మరియు వీఆర్వో వెంకట రాముడు సర్వే నెంబర్ 28ని సర్వే చేశారు. కెసి కెనాల్ వంక ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. కెసి కెనాల్ వంకలో నిర్మాణాలు జరిగినట్లు అధికారుల సర్వేలో బయట పడింది. సర్వే నెంబర్ 28 చివరలో కెసి కెనాల్ వంక దిశను మార్చడంతో నూనెపల్లె సర్వే నెంబర్ 146 కోతకు గురైనట్లు అధికారుల సర్వేలో బయట పడింది. కెసి కెనాల్ వంక సర్వే నెంబర్ 28లో 4.12 ఎకరాలు ఉండగా గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో సర్వే నెంబర్ 28 వంక పోరంబోకుగా గుర్తించి 4.09 ఎకరాలు విస్తీర్ణం ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేశారు. సర్వే నెంబర్ 28 చివరలో నూనపల్లె పొలాలు తగులుతాయి. కెసి కెనాల్ వంకకు నూనపల్లె సర్వే నెంబర్ 146కు ప్రక్కన ఉంది. వంక దిశను మార్చడంతో ప్రస్తుతం వంక సర్వే నెంబర్ 146లో ప్రవహిస్తున్నట్లు అధికారుల సర్వేలో వెలుగు చూసింది. నంద్యాల రూరల్ తహశీల్దార్ శ్రీనివాసులు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సర్వేలో ఆక్రమణదారులను గుర్తించామన్నారు. ఇప్పటికే నలుగురికి నోటిసులు జారీ చేశామన్నారు. ప్రస్తుత సర్వేలో గుర్తించిన ఆక్రమణదారులకు నోటిసులు జారీ చేస్తామన్నారు. కెసి కెనాల్ వంకను ఆక్రమించి పంట పొలాలను సాగు చేస్తున్నారన్నారు. ఆయా ఆక్రమణదారులకు నోటిసులు జారీ చేసి వారి వద్ద ఉన్న ఆధారాలను సేకరిస్తామని తెలిపారు.

## నాణ్యత లేకపోతే ఏజెన్సీని రద్దు చేస్తాం : విజయ ప్రతాప్ రెడ్డి


రికార్డులను పరిశీలిస్తున్న ఛైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి

**దేవనకొండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న ఆహారంపై నాణ్యత లేకపోతే ఏజెన్సీలను రద్దు చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ ఛైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం దేవనకొండలోని అంగన్ వాడీ,ఆయా పాఠశాలలను మరియు రేషన్ దుఖాణాలను అకశ్మిక తనిఖీ చేశారు.పిల్లలకు పంపిణీ చేస్తున్న గుడ్డు చిన్నవిగా ఉన్నాయని ఇకనుండి నాణ్యమైన గుడ్లను సరఫరా చేయాలని ఏజెన్సీకి సూచించారు.అలాగే స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు రికార్డులు సక్రమంగా లేవని వాటి పరిశీలనలో నిర్లక్ష్యం తగదని యంఇఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక హోటళ్లు తదితర విషయాలపై చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారు. అయితే ఆ విషయాలు మా ఫరిది కాదని కేవలం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ,పాఠశాలలకు అందిస్తున్న ఉచిత ఆహారం ఆరోగ్యమైన ఆహార ధాన్యాల నాణ్యతలో ఏమైనా సమస్యలుంటే 9490551117 నెంబరుకు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.మీ ఫిర్యాదులను పరిశీలించి నాణ్యత పాటించని ఏజెన్సీలను రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఆయా శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దుల్లో డ్రోన్లతో పోలీసుల పహారా

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా


జిల్లాల సరిహద్దు పోతుదొడ్డి వద్ద డ్రోన్ పనితీరును పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ

**ప్యాపిలి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డు మార్గంలో అనంతపురం జిల్లా రాప్తాడు పర్యటనను దృష్టిలో ఉంచుకొని వైసిపి శ్రేణుల నుండి ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా జిల్లాల సరిహద్దులలో డ్రోన్ల ద్వారా పహారా కాస్తున్నట్లు నంద్యాల జిల్లా ఎస్‌పి ఆదిరాజ్‌సింగ్ రాణా పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల-అనంతపురం జిల్లాల సరిహద్దులోని ప్యాపిలి మండలం, పోతుదొడ్డి గ్రామం వద్ద మంగళవారం డ్రోన్ల ద్వారా ఏర్పాటు చేసిన పహారాను ఎస్‌పి ఆదిరాజ్‌సింగ్ రాణా పరిశీలించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏవైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే వైసిపి శ్రేణులు ఎటువంటి ఘర్షణలకు పాల్పడకుండా ముందస్తు ఏర్పాట్లలో అనంతపురం జిల్లా సరిహద్దులోకి వైకాపా శ్రేణులు ప్రవేశించకుండా లా అండ్ ఆర్డర్‌ను కాపాడే క్రమంలో భాగంగా ప్యాపిలి మండల పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసి, అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.




## కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా

– మరలా నేడు సర్వసభ్య సమావేశం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీవో మహమ్మద్ దౌలా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల ఎంపీపీ బుడ్డారెడ్డి యశ్వశ్విని అధ్యక్షతన జరిగాల్సిన సర్వసభ్య సమావేశం 10.30 గంటలకు ప్రారంభమైంది. 11.30 గంటల వరకు సభ్యులు రాకపోవడంతో కోరం లేక వాయిదా వేశామని అన్నారు. సమావేశానికి వచ్చిన అధికారులు చేసేదిలేక వెనుదిరిగి వెళ్ళారు. మళ్లీ బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. మంగళవారం కళాశాలలు, బ్యాంక్ అధికారులు, విద్యార్థులు, ఎన్జీవో, మీడియా భాగస్వామ్యంతో ప్రజల్లో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజల్ని విపత్తుల్లోకి నెట్టేస్తున్నాయని, సాంకేతికత అభివృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్ళు కూడా తమ నైపుణ్యాలను పెంచుకుంటున్నారని అన్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఈ-మెయిల్స్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని సైబర్ నేరగాళ్ళ వలలో పడేవిధంగా చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా బలహీనమైన పాస్‌వర్డ్‌లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచుకోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్ళకు సహకరిస్తున్నాయని అన్నారు. జిల్లాలోని ప్రజలు సైబర్ నేరాల భారీనపడకుండా నిరక్షరాస్యుల నుంచి ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ మోసాలపై అవగాహన తేవాలని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందితో విస్తృతంగా అవగాహన ప్రజలకు కల్పించడం జరుగుతుందని అన్నారు. నంద్యాల జిల్లాను సైబర్ సేఫ్ జిల్లాగా చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి, వీటికి అడ్డుకట్ట వేయాలంటే ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు వివిధ పద్దతుల ద్వారా అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, బ్యాంక్‌లు, అధికారుల కార్యాలయాల వద్ద సైబర్ అవేర్నెస్ పోస్టర్లను అతికించడం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా ఇంఛార్జ్ మంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ప్రభుత్వ అతిథిగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పూలమొక్కను అందచేశారు.

మంత్రి నిమ్మల రామానాయుడుకు పూలమొక్కను అందచేస్తున్న ఎస్పీ